01ATP13F_01ATP13F.qxd 13-02-2025 PM 11:25 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

అనంతపురం రేడియోస్టేషన్‌లో గురువారం ఉదయం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని వైద్య ఆరోగ్య సేవలు, ఇతర అంశాలపై నేరుగా ప్రజలకు సూచనలు, సలహాలు అందచేశారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఈ అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి వస్తున్న సందేశాలను ప్రజలకు చెప్పడం, చట్ట ప్రకారం వున్నటువంటి స్పష్టత ఇవ్వడం జరుగుతోందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఫోన్ ద్వారా కూడేరు మండలం ఎంఎంపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ జనన ధృవీకరణపత్రాల మంజూరులో చాలా సమస్యలు వున్నాయని సర్టిఫికెట్ల నమోదులో చాలా తప్పులు వుంటున్నాయని తెలిపారు. 70 రోజుల క్రితం దరఖాస్తు చేసినా మా అబ్బాయి వివరాలు లేవని, రికార్డులు సరిగా లేవని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ జనన ధృవీకరణపత్రాల్లో తప్పులు నమోదు చేసిన వారి వివరాలు తెలపాలని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే తనిఖీ చేసి దానిని సరిదిద్దుతామన్నారు. కార్పోరేషన్, మున్సిపాలిటీల్లో జనన ధృవీకరణపత్రాలకు సంబంధించిన వివరాలను తీసుకుని సచివాలయంలో లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ అని దరఖాస్తు చేయాలని, ఆర్డీఒ ధృవీకరణపత్రాలను ఇవ్వడం జరుగుతుందని అప్పుడు ఆన్‌లైన్‌లో రావడం జరుగుతుందన్నారు. జననాలు జరిగినప్పుడు ఆసుపత్రిలోనే బర్త్ సర్టిఫికెట్ పొందవచ్చున్నారు. పెద్దపప్పూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరి మాట్లాడుతూ ఇక్కడ బిసి హాస్టల్ చాలా అధ్వాన్నంగా వుందని, పిల్లలు స్మోక్ చేస్తారని, హైస్కూల్ కూడా అక్కడికి దగ్గరగా వుందని, అమ్మాయిలకు, చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా వుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయమై తనిఖీ చేసి ఎవరు తప్పుగా ప్రవర్తిస్తున్నారో వారిపై చర్యలు తీసుకుంటామని స్థానిక సిఐ, ఎస్ఐలను అప్రమత్తం చేసి బీట్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతపురం నగరానికి చెందిన రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగి నక్క శ్రీనివాసులు మాట్లాడుతూ తాను అనంతపురంలో స్థిరపడ్డానని పామిడి మండలంలోని దేవరపల్లి గ్రామంలో తమకు పొలం వుందని మా పొలాన్ని అటు ఇటు పొలాల దాయాదులు ఆక్రమించుకుంటున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి వివరాలు తీసుకుని ఈ విషయమై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ పొలాన్ని బీడుగా వుంచరాదని పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. సర్వేయర్ భూమి సరిహద్దు చూపించినప్పుడు రాళ్లు, కర్రలతో సరిహద్దు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు వుంటే చట్ట ప్రకారంపంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా 15 మంది ఫోన్ ద్వారా పలు రకాల సమస్యలను జిల్లా కలెక్టర్‌కు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజిని తీసుకొస్తాం

**- రూ.750 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

అనంత నగరానికి త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తీసుకొచ్చి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గురువారం అనంతపురంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమాదవేశంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కమీషనర్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై చర్చించనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు, ప్రస్తుతం డ్రైనేజి వ్యవస్థ వున్న తీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత వంటి వాటి గురించి చర్చించారు. ఇది నిర్మించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 750 కోట్ల రూపాయలతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రతిపాదనలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాజాగా బడ్జెట్ సమావేశాల్లో కూడా దీని గురించి చర్చిస్తామన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



సిమెంట్ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



తారు రోడ్డుకు భూమి పూజ చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**బత్తలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించగా, పత్యపురాం గ్రామ ంలో కొత్తగా తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజను కూటమి నేతల తో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లా డుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిం దన్నా రు. నూతనంగా ఏర్పాటు చేసే రహదారుల వల్ల గ్రామాలలోకి రవాణా సౌకర్యం, గ్రామస్థులకు అనువైన రోడ్డు మార్గం ఏర్పడుతు ందన్నారు. రహదారుల వల్ల గ్రామాల అభివృద్ధితోపాటు రవాణా సౌక ర్యం లభించి ప్రజల జీవన విధానము సౌకర్యవంతంగా మారుతుం దన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలలో మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగిస్తామని పేర్కొ న్నారు. అంతకుమునుపు డి. చెర్లోపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ, 17.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ల, వత్యాపురం గ్రామంలో నిర్మించిన రూ 10 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. పత్యాపరం నుండి పత్యాపురం తండా వరకు తారు రోడ్డు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ 85 లక్షల వ్యయంతో నిర్మించే రహదారికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్ బాబు, కోటి సూర్యప్రకాష్ బాబు, డి. చెర్లోపల్లి సర్పంచ్ రమాదేవి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, డోల రాజారెడ్డి, రూరల్ అధ్యక్షులు గొట్లురు చంద్ర, తాడమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజ నేయులు, బోయ పెద్దలింగమయ్య, కృష్ణాపురం జమీర్ అహ్మద్ ,అంగజాల రాజు, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, కాకర్ల సురేంద్ర నాయుడు, రామాపురం కేశవ, తరిగోపుల చౌదరి, ముద్దనపల్లి బాలాంజ నేయులుయాదవ్, ధరూరు శేఖర్, పురుషోత్తం నాయుడుతో పాటు ధర్మవరం ఆర్డీవో మహేష్, తహసిల్దార్ స్వర్ణలత, ఎంపీడీవో నరసింహనాయుడు, ఈఓ ఆర్డి క్రిష్టప్ప, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ఓ అబద్ధం

**- చెరువులకు సాగునీరు ఇవ్వకపోతే చెరువుల వద్ద రాత్రి నిద్ర చేస్తాం**

**- నాన్యమైన మధ్యాన్ని సరసమైన ధరలకు అందిస్తానన్న ఒకే ఒక సీఎం చంద్రబాబు**

**- రాజకీయం అంటే ప్రతీకారం కాదు ప్రజా సంక్షేమం**

**- టిడిపి పాలనపై మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ ఘాటు విమర్శలు**



ప్రసంగిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ శైలజా నాథ్

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

:ఎన్నికల ప్రచారంలో జోరుగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ పథకాలు 8 నెలలు గడచిన వాటి అమలులో గాని, ప్రజలకు అందించడంలో కూచమి ప్రభుత్వం కూడబలుక్కున్నట్లు ఆర్థికమైన ఇబ్బందులు ఉన్నాయని చేతులెత్తేశారని, సూపర్ సిక్స్ పథకాలుఒ అబద్ధమని మాజీ మంత్రి మాజీ పీసీసీ అధ్యక్షులు నేటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శైలజనాథ్ ఘాటుగా విమర్శించారు. గురువారం కళ్యాణదుర్గం వైసీపీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా సమన్వయకర్త తలారి రంగయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సంపద సృష్టించి ప్రజల జీవితాలను మారుస్తానని గొప్పలు చెప్పిన చంద్రబాబు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయంటూ నేడు కన్నీళ్లు పెట్టుకోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను హామీలుగా ప్రకటించే సమయములో ఎన్ని నిధులు అవసరం అవుతాయో యోచన లేకుండా, ప్రణాళిక లేకుండా ప్రకటించారా..? అంటూ నిలదీశారు. మాట ఇస్తే అమలు చేసి తీరుతారన్న నమ్మకం కలిగించిన ఏకైక నాయకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డికి చెల్లుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకపోతే ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని నిజాన్ని పాలక నాయకులు గుర్తించాల న్నా రు. పేదల సంక్షేమాన్ని చూడవలసిన ప్రభుత్వాధినేతలు నాణ్యమైన మద్యా న్ని సరసమైన ధరలకు గో అందిస్తానన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్ర బాబని చురకలు వేశారు. పరిపాలన అంటే ప్రతీకారం తీసుకో వడం కాదని ప్రజా సంక్షేమాన్ని అమ లు చేయడ మన్న సత్యాన్ని కూ టమి ప్రభుత్వాధినేతలు గుర్తిం చాలన్నారు. రాష్ట్ర జీవ నాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తే రాయలసీమకి నష్టమని అన్నా రు అన్నారు. వెనుక బడిన అన ంతపురం జిల్లాకు సాగునీటి వనరులు అందించడంలో తీవ్ర మైన ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని తెలిపారు. అనంతపురం జిల్లాకు వరప్రసాధిని అయిన హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టును కాలువలను వెడల్పు చేసి అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరువుకు కాణాచి అ యిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో శాశ్విత కరువు నివారణ కోసం నిర్దే శించిన జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గం 114 చెరువులకు సాగు నీరు అందించే పథకాన్ని ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి కూడా ఈ జిల్లాకు చెందిన వారే కావడంతో తగిన ప్రాధాన్యతనిచ్చి ప్రతి చెరువు వద్ద నిద్రించే కార్యక్రమాన్ని నిర్వహిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాజ్ కుమార్, వివిధ మండలాల కన్వీనర్లు, జిల్లా నాయకులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా
# మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం

**- 39వ డివిజన్‌లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం వేదికగా మారుతోంది. రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురువారం 39వ డివిజన్‌లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా హౌసింగ్ సమస్యలు ఎక్కువగా వున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. అలాగే డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్లు లేని వారికి త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న హౌసింగ్ లేఅవుట్ల పేరుతో పెద్దఎత్తున ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క లబ్ధిదారునికి కూడా ఇళ్లు ఇవ్వలేదన్నారు. ఇది పేద ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో నడుస్తున్న ఈ ప్రభుత్వం ప్రజల పట్ల బాధ్యతగా వుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మరోవైపు కమీషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో సమస్యలు తెలుసుకుంటున్నామని అధికారులంతా క్షేత్రస్థాయిలో వుండడం వల్ల ప్రజలకు చేరువవుతున్నామని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ టిడిపి ఇన్‌చార్జ్ చేపల హరి, డివిజన్ నాయకులు నగేష్‌నాయుడు, మల్లెల జయరాం, లక్ష్మినారాయణ, నూర్‌మహమ్మద్, నజీర్, రామారావు, కరీం, బోయ శ్రీనివాసులు, నరేష్, జమీర్, సోమశేఖర్, బిజెపి నాయకులు రత్నమయ్య, జనసేన నాయకులు ఇమామ్‌హుస్సేన్, పవన్, కార్పోరేటర్ బాలాంజినేయులు, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్ రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్, కార్పోరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మినరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వరి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మాజీ కార్పోరేటర్లు రాజారావు, సరళ, తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, తెలుగుమహిళ రాష్ట్ర అధికారప్రతినిధి సంగాతేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి ఫిరోజ్‌అహ్మద్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, టిడిపి నాయకులు మణిరవి, గోపాల్‌గౌడ్, వేలూరు మారుతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రికార్డులను పూర్తి చేయకపోతే మెమో జారీ చేస్తాం

**- బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని వివిధ మండలాల్లో ఎంఎయుడి రికార్డులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని, పౌరుల డేటా తప్పిపోయిన పురోగతిని మెరుగుపరచకుంటే సంబంధిత ఎంపిడిఓలకు మెమో జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, గ్రామ, వార్డ్ ,సచివాలయ నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, పరిశ్రమల శాఖ శాఖ జీఎం నాగరాజు, చేనేత శాఖ ఏడి రామకృష్ణయ్య ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తి అర్బన్‌లో 1177 మంది పౌరుల డేటా పెండింగ్‌లో ఉంది. ఎంఎయుడి రికార్డులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న అన్ని రికార్డులను 4 రోజుల్లో పూర్తి చేయాలి. తనకల్లు 2193 రికార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. తనకల్లు, కనగాని పల్లి, పరిగి మండలాల్లో పౌరుల డేటా తప్పిపోయిన పురోగతిని మెరుగుపరచాలి లేకుంటే సంబంధిత ఎంపిడిఓలకు మెమో జారీ చేయడం జరుగుతుందని ఆదేశించారు జిల్లాలోని అందరూ ఎంపిడిఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు సిఎస్‌డిటి మరియు ఎఫ్‌పి షాప్డీలర్లతో సమన్వయం చేసుకుని రేపు సాయంత్రం బియ్యం కార్డులో ఉన్న పౌరుల డేటా పెండింగ్ లేకుండాచూడాలనిఆదేశించారు. హిందూపూర్ అర్బన్ ఆరోగ్యశ్రీ కార్డులో ఉన్న పౌరుల డేటా చాలా ఎక్కువగా ఉంది. పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న ఆధార్ లేని పిల్లలు ఆధార్ కార్డు ఇప్పించవలసిన బాధ్యత మీపై ఉన్నదని అందుకు జిల్లాలోని అందరు ఎంపీడీవోలు, ఎంసిలు మీ సచివాలయ సిబ్బందిని ఐసిడిఎస్ శాఖతో సమన్వయం చేసుకుని సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు గృహాల జియో కోఆర్డినేట్స్ మ్యాపింగ్‌ను దారి మళ్లించిన డేటాను నిర్ధారించుకోవాలి అన్ని గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రతి హెచ్‌హెచ్‌ని సందర్శించి ఖచ్చితమైన జియో కోఆర్డినేట్ అయ్యిందా లేదా గ్రహించి పెండింగ్‌లో ఉన్న డేటా శుక్రవారం సాయంత్రంలోగా పూర్తి కావాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ధృవీకరించి, సర్వే పురోగతిని మెరుగుపరచడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, సర్వేను 100 శాతం పూర్తి చేయడానికి పుట్టపర్తి అర్బన్‌కు జిఎం ఇండస్ట్రీస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించాలని జిఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారిని ఆదేశించారు. ఈ నె 15న అన్ని ఎంపిడిఓలు గ్రామ పంచాయతీ స్థాయిలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ల గురించి పౌరులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తకు ప్రత్యేకమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని డివిజన్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. కార్యాలయాలు పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మభ్యపెట్టే మాటలు వద్దు...
## నీవు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పు.

- నీ వైఫల్యాలకు గత ప్రభుత్వంపై నిందలా - ఎమ్మెల్యే దగ్గుపాటి హామీలు నిలుపుకో
- నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దే - నగర మేయర్ మహమ్మద్ వసీం

## ఫించన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

## సైబర్ సేఫ్ అనంతపురం కోసం “సైబర్ సురక్ష

జిల్లా ఎస్పీ పి.జగదీష్

4 >>

## జల్ జీవన్ కార్యక్రమం ద్వారా
## ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తాం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

03ATP13_03ATP13.qxd 13-02-2025 PM 11:37 Page 1



# క్రిష్టియన్లను విమర్శిస్తున్న కూటమి ప్రభుత్వం

## - మైనార్టీలంటే ముస్లింలు మాత్రమేనా.. - వైసిపి క్రిష్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వైపి.బాబు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా క్రిష్టియన్ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని వైఎస్ఆర్‌సిపి క్రిష్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వైపి బాబు విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2024-25 బడ్జెట్‌లో క్రైస్తవులకు రూ.151 కోట్లు పెట్టామన్నారని, అయితే బడ్జెట్ సమయం ముగిసినా ఇంత వరకు ఒక్క రూపాయి కూడా క్రిష్టియన్లకు విడుదల చేయలేదని ఆయన ఆరోపించారు. ఇటీవల మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ సమీక్షా సమావేశంలో మసీదుల నిర్వాహనకు ప్రతి నెల రూ.5వేలు ఇస్తామని హజ్ యాత్రకు రూ.లక్ష నిధులు కేటాయిస్తామని చెప్పారన్నారు. అయితే క్రైస్తవుల అతిపవిత్రమైన జరుసలేం యాత్రకు నిధులు విడుదల చేయాలన్న విషయం మంత్రి ఫరూక్ మర్చి పోయినట్లు ఉన్నారని, వాస్తవంగా మైనార్టీలంటే ముస్లింలు మాత్రమేనా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మైనార్టీల సంక్షేమానికి 24,304.37 కోట్లు కేటాయించి లబ్ది చేకూర్చారన్నారు. అదే విధంగా ఇందులో క్రైస్తవులకు పెద్ద పీట వేశారన్నారు. కూటమి పాలనలో ఇమామ్, మౌజంలకు, క్రైస్తవ పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని కూడా 9 నెలలు గడు స్తున్నా ఇవ్వలేదన్నారు. వైసిపి పాలనలోనే ముస్లిం మైనార్టీలకు మేలు చేకూరుతుం దన్న భావన ఆయా వర్గాల్లో వ్యక్తం అవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలను విస్మరిస్తోందని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతోపాటు పాస్టర్లకు గౌరవ వేతనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వైసిపి క్రిష్టియన్ మైనార్టీ సెల్ నగరా ధ్యక్షులు విజయ్ సతీష్, పాస్టర్లు కిరణ్, సునీల్‌కుమార్, అబ్రహం, సాల్మన్ రాజు, జాకబ్, తామస్ రాజ్‌కుమార్, వేణు, కార్తిక్, రాజా, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న క్రిష్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వైపి.బాబు

# ప్రతి రైతుకు యూనిక్ ఐడి తప్పనిసరి - మండల ఏఓ శ్రీవాణి

రాప్తాడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వ్యవసాయ రంగానికి పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేయడం ద్వారా జాతీయ స్థాయిలో ఫార్మర్ రిజిస్ట్రీ రూపొదించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఫైలట్ ప్రాజెక్టు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చేపట్టిన ఈ విధానం విజయ వంతం కావడంతో దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో భూ యజమానులతోపాటు కౌలు రైతులకు సైతం వీటిని జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్రతి రైతు తప్పనిసరిగా యూనిక్ ఐడి తీసుకోవాలని రాప్తాడు మండల ఏఓ శ్రీవాణి సూచించారు. బుధవారం రాప్తాడు మండల కేంద్రంలోని రాప్తాడు 2, గొంది రెడ్డిపల్లి గ్రామంలో ఏడిఏ రవి సంబంధిత ఆర్‌బికెలు సందర్శించి అక్కడ రైతులతో ప్రతి రైతు కచ్చితంగా యూనిట్ ఐడిని పొందాలని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందేందుకు ప్రతి రైతుకు ఒక కొత్త ఐడి ఇస్తారన్నారు. పంట నమోదు, పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సు రెన్స్, విత్తన రాయితీలు, యాంత్రి కరణ రాయితీలు, పంట ఉత్పత్తుల అమ్మకాల కోసం ఐడి తప్పనిసరి అని అన్నారు. ఆధార్ తరహాలో సాగుభూమి కలిగిన రైతులు ఫార్మర్ రిజిస్టేషన్ ఐడెంటిఫికేషన్ నెంబర్ తీసుకోవాలని సూచించారు. రైతులు వెంటనే ఆర్‌ఎస్‌కె సంప్రదించి ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ పట్టాదారు పాసుపుస్తకం అంది ంచి రిజిస్ట్రేషన్ చేయిం చుకోవా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో రైతులు తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ఏఓ శ్రీవాణి

# ఉపాధి కూలీల హాజరు శాతాన్ని పెంచండి

## - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధిహామీ పనులలో కూలీల హాజరు శాతం పెంచాలని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్ కుమార్, ఎంపి డిఓ భాస్కర్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెం ట్లు, కంప్యూటర్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ పనులు కల్పిం చాలని, ప్రతి కుటుంబం వంద రోజులు పూర్తి చేసేలా చూడాలన్నారు. పని చేసిన వెంటనే కూలీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ శ్రీదేవి, ఇసి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

# సతీష్‌కుమార్‌కు ఆత్మీయ సన్మానం

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉప ఖజానా కార్యాలయంలో జూని యర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఏ.సతీష్ కుమార్ పదోన్నతిపై సీనియర్ అకౌంటెం ట్‌గా మడక శిర కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా గురువారం ఉప ఖజానా అధికారి నారాయణరెడ్డి, సీనియర్ అకౌంటెంట్ పవన్‌కుమార్, వారి కార్యాలయ సిబ్బంది సతీష్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.



సతీస్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో వేళలు మార్పులు చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఉదయం 11:45 గంటలకు పని చేస్తున్న పాఠశాలల్లో తరగతులు నిర్వహించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించి తర్వాత మధ్యాహ్నం 1 గంటకు కాంప్లెక్స్ సమావేశానికి హాజరు కావాలని ఉన్నతాధికారులు తెలియజేయడం సరికాదు. సుదూర ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు క్లస్టర్ పాఠ శాలకు ఒక గంటలో చేరుకోవడం సాధ్యం కాదు. కావున స్పందించి పాఠశాల పని వేళలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలలోగా సమావేశాలునిర్వహించాలని స్కూల్ అసిస్టెంట్స్ అసోషియేషన్ (ఎస్ ఎస్ ఏపి) రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్, అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.



బొల్లే రాజశేఖర్

# కాంప్లెక్స్ సమావేశాల రోజుల్లో సాధారణ సెలవులకూ అనుమతి ఇవ్వాలి

## - పూర్తి రోజు స్కూల్ కాంప్లెక్స్‌లను నిర్వహించాలి - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

.ప్రతి నెల 3వ శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాట్లు చేసినట్లు డైరెక్టర్ పాఠశాల విద్యా వారు ప్రకటించారని ఐతే ఆ రోజు మెడికల్ లీవ్ తప్ప మిగతా సెలవులు ఉపాధ్యాయులు వినియోగించుకొనరాదని నిబంధన విధించడంపై పునరాలోచన చేయాలని ఆపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జె.కళ్యాణి, ఇ.ఎరిస్వామి కోరారు. కావున ఉన్నతాధికారులు ఆలోచన చేసి పూర్తి రోజు పాఠశాలకు సెలవు ప్రకటించి కాంప్లెక్స్ సమావేశాలు జరిపితే ఫలితం ఉంటుందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ రోజున అవసరం ఉన్న హెచ్‌ఎంలు ఉపాధ్యాయులకు సాధారణ సెలవులు వినియోగించుకొనుటకు యదావిధిగా అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఎరిస్వామి ఒక ప్రకటనలో కోరడమైంది.

# కేశవరెడ్డి స్కూల్ సీజ్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారున వడియం పేట వద్ద ఉన్న కేశవరెడ్డి స్కూల్ విద్యాశాఖ అధికారులు సీజ్ చేసినట్లు ఐక్య విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. గురువారం కేశవరెడ్డి స్కూల్ వద్ద విద్యార్థి నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు అమర్ యాదవ , చక్రధర్, సతీష్ చౌదరిలు మాట్లాడుతూ.. ముందస్తుగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు చెప్పడానికి, కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్, ఎస్‌విఎస్‌ఎఫ్ అధ్యక్షులు చక్రధర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ సతీష్ చౌదరి, ఓబుల్‌రెడ్డి, జేఏసి నేతలు రాజేష్, విజయ్, అభిరామ్, నరేష్, పార్థు, రమణ, చరణ్ తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు.



కేశవరెడ్డి స్కూల్‌ను సీజ్ చేస్తున్న దృశ్యం

# చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళం



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

.తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు సహ కారంగా రూ.50వేలు విరా ళం అందించినట్లు పూర్వ విద్యా ర్థి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయ ల్ మురళీ తెలిపారు. గురు వారం తపోవనంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి విరాళం అందించిన నేపథ్యంలో రాయ ల్ మురళిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా పూర్వ విద్యా ర్థిగా 50వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందించి నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఉపాధ్యాయులు తనకు సన్మాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు 350 మందికి ప్లేట్లు, గ్లాసులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, టిడిపి నాయకులు, అర్బన్ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ బోయ కృష్ణకుమార్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మునీంద్ర, మురళీకృష్ణ, ఎ.నారాయణపురం మాజీ ఎంపిటిసి షేక్ హాజీ వలి, మాజీ కార్పోరేటర్ వడ్డే సరల, టిడిపి నాయకులు చెక్కా నాగేంద్రబాబు, హేమంత్‌గౌడ్, తెలుగు యువత శిరిశాల రాంబాబు, నాయకులు నాగార్జునరెడ్డి, వెంకటరాముడు, వడ్డే హరికుమార్, రాజా, జయప్రకాష్, డిష్ ప్రకాష్, మార్కెట్ శ్రీధర్, రాయల్ రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా వాసి ఓ.ప్రణతికి డాక్టరేట్ పట్టా ప్రదానం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన ఓ.ప్రణతి డాక్టరేట్ డిగ్రీ పొందారు. హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీ (సిఇఎస్ ఎస్‌లో) ప్రొఫెసర్ సి.హెచ్.బలరాములు పర్యవేక్షణలో పట్టణ, స్థానిక రాజకీయాలలో మహిళల పాత్ర అనే అంశంపై ప్రణతి చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రధానం చేశారు. సెస్ డైరక్టర్ స్థానిక ప్రభుత్వాల రాజకీయాలలో మహిళలు పోషిస్తున్న పాత్రను, అడ్డంకులను, వారి ప్రాధాన్యతా మూలాలను ఈ పరిశోధన వెలుగులోకి తెచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా సెస్ డీన్, ఆచార్యులు, ఇతర అధ్యాపక బృందం పరిశోధకురాలికి అభినందనలు తెలియజేశారు.



ఓ.ప్రణతి

# బోయలను ఎస్టీలో చేర్చితే అభివృద్ధి, సాధికారత సాధించడానికి వీలవుతుంది

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వలసలు, నిరుద్యోగం, వెనుకబాటు తనంతో జీవనం గడపటానికి కష్టపడే కుటుంబాలు చాలానే ఉన్నాయని, వృత్తిలేని వాల్మీకి బోయలను ఎస్టీ క్యాటగిరిలో చేరిస్తే అభివృద్ధి, సాధజకారత సాధజంచడానికి వీలు అవుతుం దని బోయ మాధవయ్య ఒక ప్రకనలో తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చడం కోసం చేస్తున్న పోరాటం ఇప్పటిది కాదు గత 70 సంవత్స రాలుగా వివిధ రూపాలలో చేస్తున్నామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ కూడా మా డిమా ండ్‌కు సపోర్టు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. రాష్ట్రప్రభుత్వం సుముఖ ంగా ఉంది. 2017లో ఈ అంశం మీద నివేదికల ఆధారంగా ఒక తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. కేంద్ర గిరిజన శాఖ రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా వారికి సిఫార్సు చేసిందన్నారు. కావున రానున్న సమావేశాలలో అసెంబ్లీ సాక్షిగా మద్దతు అందించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.



మాధవయ్య బోయ

# రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టుల మహాసభను జయప్రదం చేయండి

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమ నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రాజెక్టుల మహాసభను జయప్రదం చేయండని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున పిలు పునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి విస్తృత స్థాయిలో కౌన్సిల్ సమావేశాన్ని స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏపి రైతు సంఘం అనంత జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ.. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీరుకై ఈ నెల 22, 23వ తేదిన కడపలో జరిగే రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ, బండి రామకృష్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు, వీటి రామాంజినేయులు, నీళ్లపాళ్ల రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, జిల్లా రైతు సంఘం నాయకులు మధు యాదవ్, చలపతి, గోపాల్, బండివెంకటరాముడు, ప్రసాదు, వెంకటరాము డు, చిన్న కుళ్లాయప్ప, చిన్నికృష్ణుడు, రమణనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సి.మల్లికార్జున

# డిఎంహెచ్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపి ఐ పార్టీ నాయకులు

## ఆరోగ్యశ్రీ అమలు చేయని సవేరా పై చర్యలు తీసుకోవాలి - ఆరోగ్యశ్రీ పేరుతో కార్పొరేట్ ఆసుపత్రులు దోపిడి అరికట్టాలి - సిపిఐ నగర్ కార్యదర్శి ఎన్ శ్రీరాములు

అనంతపురం ఓల్డ్ టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అరోగ్యశ్రీ అమలు చేయని సవేరా పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర్ కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్ చేశారు. సవేరా హాస్పిటల్ పై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గురువారం స్థానిక జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయం ముందు సిపిఐ నగర్ సమిత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధితురాలు సుజాత భర్త కేర్ అండ్ క్యూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు భర్తకు సేవలు చేస్తున్న సుజాత కు జనవరి 28న గుండె నొప్పి రావడం జరిగిందన్నారు. వెంటనే కేర్ అండ్ క్యూర్ ఆసుపత్రి వారు సవేరా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ఉందని అక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ సందీప్ కు రెఫర్ చేయడం జరిగిందన్నారు. వెంటనే సవేరా హాస్పిటల్ కు తెల్లవారుజామున ఒంటిగంటకు పోవడం జరిగిందన్నారు. సవేరా ఆస్పత్రిలో టు డీఎకో, యాంజో గ్రామ్ చేయాలంటే డబ్బు కట్టాలని డిమాండ్ చేశారు అన్నారు. ఆరోగ్యశ్రీ ఉంది కదా అని అడగడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ కింద చేయ మని ఖచ్చితంగా చెప్పడం జరిగిందన్నారు. సవేరా ఆస్పత్రిలో ఐదు వేలు కట్టి మూడు గంటల ప్రాంతంలో మార్క్ ఆసుపత్రికి ఫోన్ చేసి విషయం చెప్పగానే దగ్గర ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేస్తామని వెంటనే బాధితురాలు తీసుకు రావాలని చెప్పడం జరిగిందన్నారు. మార్కా ఆసుపత్రిలో యాంజో గ్రామ్ చేసి ఒక స్టంట్ వేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ మాలో లకు సవేరా ఆస్పత్రి పై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యా దు చేసి రెండు వారాలైన ప్పటికీ వైద్యా రోగ్య శాఖ అధికారి స్పందిం చకపోవడంతో ధర్నా నిర్వహించడం జరిగింద న్నారు. ఆరో గ్యశ్రీ పేరుతో దోపిడీకి పాల్పడుతున్న సవేరా, కార్పొరే ట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ స్పందిస్తూ ఆస్పత్రులపై ఒక ఫిర్యాదు వచ్చినప్పుడు ఇరవై ఒక్క రోజుల్లో ఫిర్యాదును భద్రంగా పరిశీలించి ఫిర్యా దులు క్లోస్ చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగిందన్నారు. సవేరా పై వచ్చినటువంటి ఫిర్యాదు ఈరోజు పదిరోజు లైందని కచ్చితంగా వారం రోజు లో సమగ్రంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజులో ఎటువంటి చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ నగర సహకార దర్శి అలిపిర, ఈశ్వరయ్య, కాజా హుస్సేన్ , మున్నా, నాగప్ప, బి రాజు, జిలాన్ భాషా, వరలక్ష్మి, కమ్మక్క, ఏఐటీ యూసీ కార్యదర్శి నగర కృష్ణుడు , ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆనందు, శ్రీనివాసులు, చంద్రబాబు నగర్ నాయకులు ఖాజా, మొహిద్దిన్, నరసింహులు, రవి, భాషా, సూర్యనారాయణ, నవయుగ కాలనీ నాయకులు వారి జాఫర్,షేక్షావల్లి, నాగమునమ్మ, రోషీన, ఆచారి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న దృశ్యం

# సాంఘిక సంక్షేమ శాఖలో అంతా గప్ చుప్...!

## విషయాలు భయటకు లీక్ చేస్తున్నారని అనుమానం - ఏమి మాట్లాడితే ఏమి జరుగుతుందోనని ఉద్యోగులు, వార్డెన్లలో భయం - గత డిడీ సృష్టించిన పరిస్థితులే ప్రస్తుతం కూడా - ఇది అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమశాఖలోని ప్రస్తుత పరిస్థితి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖల్లో క్రింద స్థాయి ఉద్యోగి నుండి జిల్లా స్థాయి అధికారి అంతా కలిసి మెలిసి విధులు నిర్వర్తిస్తుంటారు. కానీ ఓ శాఖలో మాత్రం ఆ జిల్లా అధికారి తన విషయాలను పలువురు ఉద్యోగులు, వార్డెన్లు, ఇద్దరు ఏఎస్‌డబ్ల్యూవోలు భయటకు లీక్ చేస్తున్నారనే అనుమానం పడుతుండటంతో ఎవరితో ఏమి మాట్లాడితే ఏమి జరుగుతుందోనన్న భయంతో వారంతా విధులు నిర్వర్తిస్తున్నారు. అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా గత ఎడాది నవంబర్ 11న జాయిన్ అయ్యారు. ఆయన జిల్లాకు వచ్చిన వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా స్థానికంగా నివాసం లేకుండా మొదట కొన్ని రోజులు ప్రతి రోజు కర్నూల్‌కు రాకపోకలు కొనసాగించడం, మరి కొన్ని రోజులు లాడ్జిలో ఉంటూ వాటి ఖర్చుల పేరుతో వార్డెన్లతో అక్రమ వసూళ్లు చేయడం, రెండో సారి కూడా వసూళ్లు చేయడానికి ప్రయత్నించడం, మూడో సారి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ హాస్టల్స్‌లో ఉన్న విద్యార్థులలో ఒక విద్యార్థికి రూ.50లు చొప్పున నవంబర్, డిసెంబర్, జనవరి మూడు నెలలకు కలిపి అక్రమ వసూళ్లకు ప్రయత్నాలు చేయడం, కొన్ని రోజులు ఏఎస్‌డబ్ల్యూవో ఇంట్లో బస చేయడం, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా కూడా ఒక్కో మండలానికి రూ.5 వేలు చొప్పున వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఆయన్ను డిప్యూటేషన్‌పై రామయపట్నం పోర్టు ఈడీగా బదిలీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం గత నెల 22న జీవోను విడుదల చేయడం, అప్పటి నుంచి ఈనెల 10వ తేదీ వరకు ఆయన ప్రతి రోజు సాయంత్రం 7 గంటలకు అనంతపురం తపోవనం సర్కిల్‌లో బస్సు లేదా షేరింగ్ కారు ఎక్కి కర్నూల్‌కు వెళ్లి తిరిగి ఉదయం 10 గంటలకు రావడం, ఇటీవల జిల్లాకు వచ్చిన వన్‌మ్యాన్ కమిషన్ పర్యటనలో కొన్ని ఏర్పాట్లు లోపించడం, పలువురు ఉద్యోగులు, వార్డెన్లు పట్ల దురుసుగా ప్రవర్తించడం, నిబంధనలకు విరుద్ధంగా వార్డెన్లకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం, ఆయన మూడు రోజులు సెలవులో వెళ్తు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు గుత్తి ఏఎస్‌డబ్ల్యూవోకు అప్పగించడం తదితర విషయాలు అక్కడ పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, వార్డెన్లు, ఇద్దరు ఏఎస్‌డబ్ల్యూవోలు, ఆయన వెంట ఉండే అటెండర్, డ్రైవర్ ద్వారా భయటకు వస్తున్నాయని ఆయన అందరి మీద అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. కొన్ని రోజుల నుండి ఆయన కేవలం ఒకరిద్దరు ఉద్యోగులు, ఒక ఏఎస్‌డబ్ల్యూవోతో మాత్రమే మాట్లాడున్నారని, ఇతర చాలా మంది ఉద్యోగులు, వార్డెన్లు, మరో ఇద్దరు ఏఎస్‌డబ్ల్యూవోలతో గతంలో మాదిరిగా మాట్లాడటం లేదని, ఆయన బదిలీకి సంబంధించిన ప్రొసీడింగ్ 20 రోజులు అవుతున్నా రాకపోవడం, ఆయన ప్రొసీడింగ్ కోసం చేస్తున్న ప్రయత్నాలు విఫలం కావడం, ఆయనపై జిల్లా కలెక్టర్‌కు మూడు సంఘాలు ఫిర్యాదు చేయడం, డైరెక్టర్ దృష్టికి కూడా వెళ్లడం, ఇలాంటి పరిస్థితుల్లో కార్యాలయానికి విలేఖర్లు, సంఘాల నాయకులు, ప్రజలు వస్తే ఎవరితో ఏమి మాట్లాడితే ఏమి జరుగుతుందోనన్న భయంతో ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నట్లు అక్కడి పరిస్థితులను చూస్తే స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే గతంతో డీడీగా పనిచేసిన విశ్వమోహన్‌రెడ్డి తన హాయంలో జిల్లా కార్యాలయానికి వచ్చిన విలేఖర్లు, సంఘాల నాయకులతో ఉద్యోగులు ఎవరైనా మాట్లాడితే సీసీ కెమెరాల్లో చూసి వారు వెళ్లిన తర్వాత ఆ ఉద్యోగి వద్దకు వచ్చి వాళ్లతో ఏమి మాట్లాడినావు, ఏమి చెప్పినావు, నీ ఫోన్ ఇవ్వు చూస్తాను అని భయంకరమైన పరిస్థితులను సృష్టించారని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం కూడా గత నెల నుంచి వచ్చాయని పలువురు ఉద్యోగులు, వార్డెన్లు ద్వారా అందిన సమాచారం. అయితే ఇలాంటి అధికారి ఎంత త్వరగా జిల్లా నుండి రిలీవ్ అయ్యిపోతే అంత మేలు అనే పరిస్థితి వచ్చిందంటే ఆయన వ్యవహారశైలి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఆ శాఖలో ఇలాంటి పరిస్థితి మరి ఇంకెన్నాళ్లు ఉంటాయన్నది వేచి చూడాల్సిందే.

# రైతులు వేసిన పంట వివరాలను ఈ పంట నందు కచ్చితంగా నమోదు చేయాలి

## : సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రైతులు వేసిన పంట వివరాలను ఖిఈ పంటఖి నందు కచ్చితంగా నమోదు చేయాలని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ఈ పంట సూపర్ చెక్ లో భాగంగా అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డిలోని ఆ గ్రామ రైతు కే .రవి ,తండ్రి పెద్ద వెంకట స్వామి చెందిన సర్వేనెంబర్ 1924 లోని 1.095 ఎకరాల విస్తీర్ణంలో వేసిన మొక్కజొన్న పంటను సంయుక్త కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు ఈ పంట నందు రైతులు వేసిన పంట వివరములను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. అలాగే వారికి వ్యవసాయ శాఖ తరపున అందుతున్న పథ కాల గురించి తెలియజెప్పాలన్నారు.రైతులకు ఎరువుల వాడకం గురించి కూడా అవగాహన కల్పిస్తూఎప్పటికప్పుడు రైతులకు అండగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిని జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల వ్యవసాయ అధికారిని శశికళ , గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులు వేసిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు.

# సిపిఎంఎల్, న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు ఒకటిగా వీలీనం కావడం మార్పుకు సంకేతం

కూడేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని అంబేడ్కర్ వవిగ్రహం దగ్గర తరిమెల నాగిరెడ్డి రైతు కూలి సంఘం నాయకులు గురువారం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సిపిఎంఎల్, న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు విలీనమవుతున్న సందర్భంగా ఆనాడు స్వర్గీయ కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి చెప్పినట్లుగా విప్లవ పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే అందరు ఐక్యతతో ఉంటేనే పెట్టుబడిదారి రాజ్యాన్ని తరిమికొట్టవచ్చు, తిరిగి సమాజ మార్పు జరిగి ప్రజల రాజ్యాన్ని కూడా స్థాపించవచ్చని ఆనాడు తరిమెల నాగిరెడ్డి చెప్పడం జరిగిందన్నారు. అదే ఆశయంతో ఇవాళ విప్లవ గ్రూపులన్నీ కూడా ఒకటిగా ఈ విలీనం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రెండు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు ఫిబ్రవరి 23వ తారీఖున విజయవాడలో విలీనం అవుతూన్నయని ఈ సందర్భంగా కూడేరు మండల కేంద్రంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఏసురత్నం, కార్మిక సంఘాల సమైక్య ఐఎస్‌టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ.రాయుడు, అకిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి, మండల అధ్యక్షులు సంజప్ప, కామ్రేడ్ ఈశ్వరయ్య, కామ్రేడ్ పార్థసారధి, సిండికేట్ నగర్ కమిటీ కామ్రేడ్ సంగన్న, ఎం.రామాంజి, అంతరంగంగ, టి.ఆది, పి.చౌడప్ప, బి.సుబ్బరాయుడు, జే.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

# పగతి పూట రైతులకు తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తాం

కూడేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విద్యుత్ కేంద్ర కార్యాలయాన్ని గురువారం ట్రాన్స్‌కో ఈఈ జెవి రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఈఈ జెవి రమేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్తును అందివ్వాలనే ఆదేశాల మేరకు ఇప్పుడు రైతులకు విద్యుత్తును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లో ఓల్టేజీ సమస్య రాకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. 33 కెవిలైన్‌లో ప్రతి గ్రామానికి త్రీ ఫేస్ కరెంటు ఇవ్వడానికి తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పవర్ మెయింటేన్స్, ఎస్టిమేట్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అసిస్టెంట్ జేఈ సుధీర్, డిఈ రఘు, కూడేరు మండల విద్యుత్ శాఖ ఏఈ గౌస్ మొహిద్దీన్, లైన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, శేఖర్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులకు సమస్యను వివరిస్తున్న రైతులు

04ATP13_04ATP13.qxd 13-02-2025 PM 11:24 Page 1



# రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

తాడిమర్రి ఫిబ్రవరి 13 ( ప్రభాతవార్త )

రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అభివృద్ధిలో ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని తక్కువ సమయంలో ధర్మవరం నియోజకవర్గంలో అడుగుపెట్టిన తమను ఎంతగానో ఆదరించి అండగా నిలిచి గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ఆ భగవంతుడు తమకు గొప్ప అవకాశం కల్పించారని రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మరువపల్లి గ్రామంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు స్థానిక బిజెపి నాయకులు చింతల వన్నూర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ బాణసంచా పేల్చి గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఏ కష్టం వచ్చినా తక్షణం ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం అందుబాటులో ఉంటుందని అన్నారు. గతంలో ట్రాన్స్ఫార్మర్లకు దరఖాస్తు చేసుకున్న 87 మంది రైతులకు ఇప్పుడు ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా చాలామంది రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారికి కూడా రెండు మూడు నెలల్లో మంజూయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఇంటి మీద సోలార్ విద్యుత్తును ఉపయోగిం చుకోవాలని అలాగే రైతులు తమ పొలాల్లో పీఎం కుసుమ్ పథకం ద్వారా సోలార్ విద్యు త్తును ఉపయోగిం చుకొని తక్కు వ ఖర్చుతో అధిక లాభాలు పొం దవచ్చు అని అన్నారు. ఈ పథకాలకు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు సబ్సిడీ కింద కొంత మొత్తాన్ని లబ్ధిదారులకు అందజే స్తున్నాయని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు బిజెపి ఆఫీస్ ఇంచార్జ్ హరీష్ బాబు ముదిగుబ్బ ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ కురుబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గంగలకుంట గోపాల్ రెడ్డి బిజెపి మం డల కన్వీనర్ దేవర రామ్మోహన్ టిడిపి మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్ కొడదల సాయి కొడదల రాజశేఖర్ టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు రఘురాం చౌదరి మల్లప్ప గారి కేశవరెడ్డి బీజేవైఎం అధ్యక్షులు కొంక నాగార్జున మొదుగులగుంట సుధాకర్ నాయుడు సదాశివతో పాటు పెద్ద ఎత్తున కూటమి నాయకులు హాజరయ్యారు.

# వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది

## -పార్టీలకు అతీతంగా చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



సిఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసున్నట్లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో పలువురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశ్వారు. వెంకటాపురంలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లికి చెందిన చీమల తిప్పన్నకు ఒక లక్ష 76 వేలు 683 రూపాయలు, మేడాపురంకి చెందిన రాజేంద్రప్రసాద్‌కు 3 లక్షల 99వేలు, పెద్ద మొగలాయపల్లికి చెందిన లింగమయ్యకు 2 లక్షల 55 వేల 524 రూపాయలు, రామగిరి మండలం కలికివాండ్లపల్లికి చెందిన యనుమల పోతులయ్యకు ఒక లక్షా 43 వేల 760 రూపాయలు చొప్పున మొత్తం 9 లక్షల 74వేల 982 రూపా యల చెక్కులు అందజే శారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడు తూ.. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్‌ఫండ్ నిధులు అందిస్తున్నా రన్నారు. ప్రజలకు అత్యవస రమైన విద్యా, వైద్య సేవల్లో రాజకీయాలు ఉండవని, అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందిస్తామన్నారు.

# జగన్‌కు చంచల్‌గూడా..మేయర్ వసీం రెడ్డిపల్లి జైలుకే

## - మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమం చూసి వణికిపోతున్నారు

## - మేయర్ వసీంకు టిడిపి మైనార్టీ నాయకులు కౌంటర్




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వైసిపి అధినేత జగన్ అవినీతి చేసి చంచల్‌గూడా జైలుకు వెళ్లినట్టే మేయర్ వసీం కూడా రెడ్డిపల్లి జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. స్థానిక అర్బన్ టిడిపి కార్యాలయంలో రాయల్ మధు, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ నాయకులు జెఎం బాష, ఇస్మాయిల్, తదితరులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని చూసి మేయర్ వసీంకు వణుకు పుడుతోందన్నారు. ఎమ్మెల్యే ఒక సామాన్య కార్యకర్తగా ఉదయమే ప్రజల్లోకి వచ్చి వారి సమస్యలను తెలుసు కుంటున్నారన్నారు. పరిశ్రమల స్థాపన గురించి ఆయనకు చెప్పాల్సి న అవసరం లేదన్నారు. నగరంలో గత ఐదేళ్లలో చేసిన అవినీతి అక్రమాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. మీ కార్పొరేటర్లే స్వయంగా డంపింగ్‌యార్డు అవినీతి గురించి ప్రస్తావించా న్నారు. వైసిపి హయాంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇవన్నీ మైనార్టీలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంబడి మైనార్టీలంతా నడుస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ముస్లిం మైనార్టీలకు రంజాన్ మాసంలో ఒక గంట ముందే ఉద్యోగులు విధుల నుండి వెళ్లే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జిఒ ఇచ్చారంటే ఆయనకు మైనార్టీపై ఎంత ప్రేమ వుందో అర్థమవుతోందన్నారు. గత ఐదేళ్ల పాలనలో మీరు ఏమి అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలన్నారు. వచ్చిన 8 నెలల్లోనే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరాన్ని గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేదిలేదన్నారు. మీరు ఏ డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ఒకసారి చెప్పాలన్నారు. మా డివిజన్లల్లో సమస్యలు వున్నాయని గత మూడేళ్లుగా విన్నవించినా ఏ రోజు పరిష్కరించలేదన్నారు. ఒక రౌడీషీటర్, రేపిస్టు, తండ్రిని చంపిన వ్యక్తులను పక్కన పెట్టుకుని మేయర్ మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. మరోసారి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు వుంటాయని వారు హెచ్చరించారు.

# ప్రభుత్వాసుపత్రిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## - దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వేసవికాలం వస్తున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేలా నగరంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి కమిటీ సభ్యుడు గంగారాం, ఇతర నాయకులతో కలిసి ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలం నేపథ్యంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ప్రభుత్వాసుపత్రి తరువాత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు పలు చోట్ల వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఎండలు తీవ్రంగా వున్న సమయంలో మజ్జిగ కూడా పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో తాగునీటి సమస్య వున్న నేపథ్యంలో ఇక్కడ ముందుగా చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వర్షాకాలం వరకు ఇది కొనసాగుతుందన్నారు. ఇంకా పలువురు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# జల్ జీవన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తాం

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



వాటర్ ఏటీఎంని ప్రారంభిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

తాడిమర్రి ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నాయని త్వరలో జల్జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని శివంపల్లి గ్రామంలో కోకో కోల బేవరేజెస్ ఆధ్వర్యంలో గ్రామంలో వాటర్ ఏటీఎం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై వాటర్ ఏటీఎంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివంపల్లి గ్రామంలో కలుషిత నీరు త్రాగి రోగాల బారిన పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని కోకో కోలా బెవరేజెస్ సంస్థ సుమారు 3 నుంచి 5 లక్షల రూపాయల వ్యయంతో వాటర్ ఏటీఎం ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఒక్క పిలుపుతో నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్ర మాలు చేపట్టడం శుభ పరిణా మం అని అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి చాలా ప్రమా దకరమని ఆ వ్యాధిని మొదటి దశలోనే కనుకొనే విధంగా ప్రభుత్వం ఉచిత ంగా క్యాన్సర్ టెస్టులను చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని క్యాన్సర్ టెస్టు చేయించుకో వాలని కోరారు. క్యాన్సర్ వల్ల తనకు ఎంతో ము ఖ్యమైన గడ్డం రాజగోపాల్ యాదవ్ ను కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోకో కోల సంస్థ సభ్యులు ఇమాన్సు ప్రియదర్శిని ముకుండ్ త్రివేది శివారెడ్డి పంచాయతీ కార్యదర్శి రిజ్వానా బేగం తోపాటు పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ సేఫ్ అనంతపురం కోసం "సైబర్ సురక్ష - జిల్లా ఎస్పీ పి.జగదీష్




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి జగదీష్

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, ఎన్జీవో మరియు మీడియా భాగస్వామ్యంతో ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన తేవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంసైబర్ నేరాలు ఎలా జరుగుతాయి, వాటి నేరమయ పద్ధతి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన చేసేందుకు సిద్ధం చేసిన 3 డిజిటల్ వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి జగదీష్ అనంతరం సైబర్ అవేర్నెస్ పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఫిబ్రవరి 13 నుండీ 26 వ తేదీ వరకు సైబర్ మోసాలపై వివిధ రూపాలలో అవగాహన తీసుకు రావడానికి జిల్లా పోలీసుశాఖ కార్యాచరణ ప్రణాళికలు చేపట్టిం దన్నారు. నిరక్షరాస్యుల నుండీ ఉన్నత చదువులు చదివిన వారి వరకు డిజి టల్ వాహనాల్లో యాప్ సిములేటర్ల ద్వారా అవగాహన... ఆటోల్లో ఆడియోలు ప్లే చేయడం... రద్దీ ప్రాంతాలలో పోస్టర్ల ద్వారా చైతన్యానికి శ్రీకారం చేస్తామన్నారు.అనంతపురం జెఎన్టీయు ఆడిటోరియంలో గురువారం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ ఇంచార్జ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్నాయి. సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచుకుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, బలహీనమైన పాస్‌వర్డ్‌లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నాయి.ఈనేపథ్యంలో జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవా లని సంకల్పించాం. సైబర్ సేఫ్ అనంతపురం కోసం సైబర్ సురక్ష తీసుకొచ్చాం. మూడు డిజిటల్ వ్యాన్లను జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు తిప్పనున్నాం. సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి,

ఎన్ని రూపాల్లో సైబర్ మోసాలు జరుగుతాయి... వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు యాప్ సిములేటర్స్ ద్వారా తెలియజేస్తాం. అంతేకాకుండా... ఆటోల్లో ఆడియో వాయిస్ ప్లే చేసి ఇళ్లల్లో ఉంటున్న వారిలో సైతం చైతన్యం తెస్తాం. రద్దీ ప్రంతాలు, పాఠశాలలు/కళాశాలల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికిస్తాం. పోలీసు సిబ్బందిని ఆయా పరిధుల్లోని విద్యా సంస్థలకు పంపి విద్యార్థులను సైబర్ వలంటీర్లుగా నమోదు చేయి ంచి తద్వారా ఆయా కుటుం బాలలో సైబర్ మోసాలపై అవగాహన తీసుకొస్తాం. కళాశాలలు, బ్యాంకు అధికారు లు, విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయె న్సర్లు, ఎన్జీవో మరి యు మీడియా ప్రతినిధులను భాగస్వాములను చేసుకుం టున్నాం. ముందుగా... వీరందరికీ సైబర్ నేరాలపై అవగాహన చేసి తద్వారా ప్రజలకు అవగాహన చేయా లని భావించాం. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సైబర్ క్రైం పోర్టర్ ఎన్ వి ఆర్ పి లో సైబర్ వలంటీర్ గా నమోదు చేసుకోవాలన్నారు. సాధారణ ంగా జరిగే చిన్న చిన్న చోరుల నుండీ అతి పెద్ద దోపిడీల వరకు జిల్లా ప్రజలు ఏడాదిలో రూ. 5 కోట్లు సొమ్ము పోగో ట్టుకుంటే... అదే సైబర్ నేరాలలో గత 2 ఏళ్లలో సుమారు రూ 53 కోట్లు పోగొట్టుకున్నారు. ఈనేపథ్యం లో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన, అప్రమత్త త అవసరం.సైబర్ నేరాలపై యాప్ సిములేటర్ల ద్వారా అవగాహఅవగాహన లేకపోవ డం ...అత్యాశ, అమాయ కత్వం వల్ల ప్రజలు ఎలా సైబ ర్ నేరాల ఉచ్చులో పడతారో పూసగుచ్చినట్లు వివరించా రు. సైబర్ క్రైం ఏఏ కోణాల్లో జరుగు తాయి, వాటిని నిరోధిం చాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన చేశారు.

ఈకార్యక్రమంలో జెఎన్టీయు వైస్ ఛాన్సలర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రమేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింగరావు, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు షేక్ జాకీర్ ,ధరణీ కిశోర్, క్రాంతికు మార్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, లీలీలీ టెక్నాలజీస్ ఎం.డి మణికంఠ గౌతమ్, పోలీసు అధికారులు, జెఎన్టీయు అధికారులు, నగరం లోని వివిధ కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, సోషల్ మీడి యా ఇన్ఫ్లుయెన్సర్లు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

## - సచివాలయం సిబ్బందికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



హాజరైన సచివాలయం సిబ్బంది

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో సచివాలయం సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన సచివాలయం అడ్మిన్లతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల గురించి ప్రస్తావిం చారు. చాలా చోట్ల సచివాలయం సిబ్బంది అందుబాటులో వుండ డం లేదన్నారు. సమస్యల గురించి ప్రస్తావిస్తే అక్కడ సచివాలయం సిబ్బంది సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. ఎవరు సమయానికి రావడంలే ద న్నారు. ప్రతి డివిజన్లలో సచివాలయం సిబ్బంది మీద ఫిర్యాదులు వస్తున్నాయని ఫీల్డ్‌లో వెళ్లే సిబ్బంది ఖచ్చితంగా మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. అన్ని కాలనీల్లో శానిటేషన్ పనులు క్రమం తప్పకు ండా చేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. సిబ్బందితో సమన్వయం చేసుకునే బాధ్యత సచివాలయం అడ్మిన్ తీసుకోవాలన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ఫించన్లు, రేషన్‌కార్డులు, హౌసింగ్ సమస్యలు చెబుతున్నారని అసలు ఎవరెవరికి ఫించన్లు రావడంలేదు. రేషన్‌కార్డులు లేవు. ఇళ్లు లేవు అన్న వివరాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గతంలో ఏం జరిగిందన్నది తనకు అనవసరమని, ఇప్పటి నుండి సరిగా పనిచేయకపోతే చర్యలు తప్పవన్నారు. సచివాలయం సిబ్బంది విధుల్లో బాగా పనిచేస్తే వారిగి తగిన గుర్తింపు కూడా వుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాలస్వామి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మభ్యపెట్టే మాటలు వద్దు...నీవు చేసిన అభిరుద్ధి ఏమిటో చెప్పు,

## నీ వైఫల్యాలకు గత ప్రభుత్వంపై నిందలా - ఎమ్మెల్యే దగ్గుపాటి హామీలు నిలుపుకో - నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దే - నగర మేయర్ మహమ్మద్ వసీం



మాట్లాడుతున్న నగర మేయర్

అనంతపురం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మభ్యపెట్టే మాటలు వద్దని 8 నెలలలో నీవు చేసిన అభిరుద్ధి ఏమిటో చెప్పాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్లి గత ప్రభుత్వంలో అభిరుద్దే జరగలేదని పదేపదే మాట్లాడుతుండటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో నగరంలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభిరుద్ధి చిన్న పిల్లలను అడిగినా చెపుతా రాన్నారు.మీరు వెళ్తున్న రోడ్లు మీరు చూస్తున్న కాలువలు అభిరుద్ధి చేసింది వైసీపీ హయాంలోనే అని నగర అభివృద్ధి కోసం వైసీపీదే అని అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రూ.1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఐదేళ్ల పాలనలో జరిగాయన్నారు.

18 నెలలలోనే రూ.300 కోట్లతో బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు నగరం మీదుగా 4 వరసల రహదా రితోపాటు టవర్ క్లాక్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించిన ఘనత మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి మాత్రమే దక్కుతుం దన్నారు.మీరు చెపుతునట్లు సుభాష్ రోడ్డు లో ఎక్కడన్నా ఒం పులు ఉంటే మీ ఐదేళ్ల పాలనలో వాటిని సరిదిద్దితే చాలన్నారు.అదే విధంగా రూ.90 కోట్లతో గుత్తి రోడ్ ను నాలుగు వరసల రహదారిగా తీర్చిదిద్దడం, 11కోట్లతో ఎన్టీఆర్ మార్గ్, రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి ఎంసిహెచ్ బ్లాక్ నిర్మా ణం, ఎన్ క్యాప్,14వ ఆర్థిక సంఘం నిధులు రూ68.72 కోట్లు, జనరల్,జీజీఎంపీ నిధులు 49.50 కోట్ల వ్యయంతో పలు అభిరుద్ధి పనులు చేపట్టడం,రూ.19 కోట్లతో సీడీ ఆసుపత్రి అభిరుద్ధి తోపాటు 6 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మాణం వంటి ఎన్నో అభిరుద్ధి పనులు వైసీపీ ఐదేళ్ల పాలనలో అనంత వెంకటరామిరెడ్డి హయాంలో చేపట్టరని,మీకు కావాలంటే అధికారుల నుండి రిపోర్టులు కూడా తెప్పించుకోవచ్చని సూచించారు.అదే విధంగా రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్ తీసుకువచ్చి ఇప్పటికే రూ.7 కోట్ల పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని,మీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనక్కు వెళ్లిన మిగిలిన నిధులను మీరు తీసుకువచ్చి అభిరుద్ధి చేస్తే హర్షిసా_మన్నారు.నగరంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రముఖ బ్రాండెడ్ షాప్ బ్రాంచ్ లు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పడం హాస్యాస్ప దమని,ఐదేళ్ల వైసీపీ పాలనలోనే అనేక బ్రాండెడ్ షాప్ బ్రాంచ్ లు నగరంలో ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎన్నికల సమయంలో ఇచ్చిన డంప్ యార్డ్ తరలింపు,ప్రోటాక్షన్ వా ల్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు హామీలు ఏమయ్యాయని,ప్రతిసారి ముఖ్యమంత్రి ని కలిశాను, మం త్రులను కలిశాను అని చెపుతు న్నారని తప్పా ఒక్క రూపాయి తీసుకురాలేక పోతు న్నారని మీ సీఎం,మీ మంత్రుల నుంచి కుడా స్పందన లేదన్నారు. సిఎం ఆర్ఎఫ్ నిధులు 8నెలల్లో 60ల క్షలు తీసుకొని వచ్చి గొప్పలు చెప్పుకుం టున్నారని అప్పటి ముఖ్యమంత్రి జగన్ సహకారంతో అప్పటి ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డి సీఎంఆర్ఎఫ్, ఎల్ఓ సి 6కోట్లు ఎక్కడా ప్రచారం లేకుండా ఇచ్చిన ఘనత దక్కుతుందన్నారు.అదే విధంగా 8 నెలలుగా ప్రజల వద్దకు వెళ్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లిన సందర్భంలో రామ్ నగర్ డ్రైనేజీ సమస్య హామీ ఏమైంది, నేషనల్ పార్క్ ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిది ద్దుతామన్న హామీ ఏమైంది, ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్లో ఆర్ఓబి తీసుకువ స్తామన్న హామీ ఏమైంది,మైనార్టీల కోసం కమ్యూనిటీ హాల్, బీసి భవన్, నిర్మాణ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ముద్దాలపురం వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రంలో 16 ఎంఎల్ డి వాటర్ ప్లాంట్ 2017లో అమృత్ స్కీమ్ కింద గత ప్రభుత్వంలోనే 90 శాతం పైగా పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బయో మైనింగ్ లో అవినీతి జరిగిందని మాట్లాడుతు న్నారని, వీటిపై విచారణ జరిపించాలని తాను కలెక్టర్ కు పిర్యాదు చేశానని,పూర్తి విచారణ జరిపించిన తర్వాతేనే బిల్లులు చెల్లించాలని ప్రస్తుత కమిషనర్ కు సూచిస్తున్నామన్నారు.పదే పదే గత పాలనలో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడు తున్నారని మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని చేతనైతే విచారణ జరిపించాలని,బురదచల్లే రాజకీ యాలు చేస్తే సహించమని ఆయన స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్లను రెండు, మూడు నెలల్లో ప్రజలకు ఇళ్లలో చేరే అవకా శం కల్పిస్తామని 6నెలలు అవుతున్నా కనీసం ఒక్క ఇళ్లు కూడా అప్పగించలేదన్నారు. ఈ సమావేశం లో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ వైసీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో రూ.1045 కోట్లతో ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు అభిరుద్ధితోపాటు మౌలిక సదుపాయాలు కలనకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.కూటమి 8 నెలల పాలనలో ఏమి అభిరుద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.సమావేశంలో కార్పొరేటర్లు శేఖర్ బాబు,రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషణ్,శ్రీనివా సులు,అనిల్ కుమార్ రెడ్డి, లాలూ,కో అప్సన్ సభ్యులు షంషుద్దీన్,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,నాయకులు సుబ్బారావు గంగాధర్, దాదా ఖలందర్, దాదు, రామచంద్ర, కెఎం బాషా , సీనా తదితరులు పాల్గొన్నారు.